అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




## ఆవిష్కరణల కేంద్రంగా ఏపీ

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -145 గురువారం 21 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సభలో ప్లకార్డులు, బ్యానర్ల నిషేధం

**సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు**

**విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన**


2లో

**ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్**

## నామినేషన్

**- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, మిగతా2లో...





## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

**50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన మిగతా2లో...

**హైదరాబాద్ అభివృద్ధికి**

## ఎందరో కృషి

**హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు**

**అభివృద్దిని కొనసాగించాలన్నదే మా పట్టుదల**

**మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం**

**మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం**

**ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్**



**హైదరాబాద్, ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**గూగుల్ లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్దపదవుల్లో ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని అన్నారు. గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని, రాజీవ్ గాంధీ వల్లే ఇండియాలో ఐటి రంగం అభివృద్ధి చెందిందని తెలియజేశారు. మిగతా2లో...

**సాదాబైనామాలపై**

## స్టే ఎత్తివేత

**త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం**

**మంత్రి పొంగులేటి వెల్లడి**


2లో

## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

**- లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి**



**న్యూఢిలీఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు మిగతా2లో...



## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

**హైదరాబాద్, (జర్నలిస్ట్ జర్నీ న్యూస్):**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

**ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు**

**కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు**

**ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి**

**కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే**



**హైదరాబాద్ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):)** పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్ లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు మిగతా2లో...



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

**గట్టిగా చెంపదెబ్బ కొట్టి.. జుట్టు పీకేశాడు**

**న్యూఢిల్లీ,ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై ఇవాళ దాడి జరిగింది. సీఎం నివాసంలో జన్ సున్వాయి కార్యక్రమం సమయంలో ఆ అటాక్ జరిగింది. మిగతా2లో...

**దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న**

## సిఎం రేవంత్



**రాహుల్ గాంధీ**

**న్యూఢిల్లీ,ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అనతి కాలంలోనే దేశ రాజకీయాల్లోకి దూసుకెళుతున్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ఒక దశలో శభాష్ అంటూ సిఎం రేవంత్‌ను ప్రశంసించారు. మొన్నటి వరకూ బిసి రిజర్వేషన్ల బిల్లు, తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి పదవికి 'ఇండి' కూటమి అభ్యర్థి మిగతా2లో...

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

**ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ**

**సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు**




**హైదరాబాద్,,ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త)::** హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగు చూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు-అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి మిగతా2లో...

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

## సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

## విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన



**న్యూఢిల్లీ,ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

# ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ- ఏర్పాటు-కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు-పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

(మొదటి పేజీ తరువాయి)

తన సమస్యను చెప్పుకునేందుకు వచ్చిన ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై అకస్మాత్తుగా దాడి చేశాడు. ఆ వ్యక్తి 30 ఏళ్ల ఉంటాడని బీజేపీ నేతలు చెబుతున్నారు. సీఎంపై దాడి చేసిన వ్యక్తిని.. అక్కడ ఉన్న సీఎం సిబ్బంది తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. పబ్లిక్ మీటింగ్‌లో సమస్య చెప్పుకునేందుకు వచ్చిన వ్యక్తి ఎందుకు దాడికి పాల్పడ్డారన్న కోణంలో విచారణ నిర్వహిస్తున్నారు. గట్టిగా రెండు సార్లు ఆమె చెంపపై కొట్టినట్లు తెలుస్తోంది. జుట్టు పట్టుకుని మరీ బాదినట్లు చెబుతున్నారు. జుట్టు పట్టి పీకడంతో.. తలకు గాయాలైనట్లు తెలుస్తోంది.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

## త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

## మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్,,ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న సిఎం రేవంత్: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

కావడం గమనార్హం. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సంకల్పాన్ని చూసి రాహుల్ ముగ్దుడయ్యారు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపించడమే కాకుండా ఆ తర్వాత మంత్రివర్గం ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ద్వారా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగింది. అంతేకాకుండా బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం, దీనికి ప్రత్యేక రైలు ద్వారా కార్యకర్తలను తీసుకుని రావడం పట్ల కూడా అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది. ఇదిలాఉండగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలోనూ రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిసింది. ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళినప్పుడు న్యాయకోవిధుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెడితే బాగుంటుందని అధిష్టానం దృష్టికి తెచ్చినట్లు సమాచారం. పొరుగు రాష్ట్రమైన తమిళనాడు నుంచి రాధాకృష్ణన్ ఎన్డీయే అభ్యర్థిగా ఉంటే తెలంగాణ నుంచి 'ఇండి' అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెట్టాలని సూచించారట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన అభ్యర్థి పట్ల పార్టీ అధిష్టానం సానుకూలంగా స్పందించింది. దీంతో ముఖ్యమంత్రి సోమవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్ళి చర్చలు జరిపారు. ఈ మేరకు మంగళవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళడం జరిగింది. ఈ నెల 21న (గురువారం) జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. **ఆంధ్రకూ ఆదర్శం..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మరి కొన్ని పథకాలూ ఇతర రాష్ట్రాలకూ ఆదర్శనంగా నిలుస్తున్నాయి. ఉదాహరణకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో, స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమూ ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. రైతు భరోసా వంటి పథకాలనూ ఇతర రాష్ట్రాలూ పరిశీలిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవ పట్ల కాంగ్రెస్ అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

(మొదటి పేజీ తరువాయి)

మన ఐటి నిపుణులు పనిచేయడం ఆపేస్తే అమెరికా స్తంభించిపోతుందని, హైదరాబాద్ ను విశ్వనగరంగా నిర్మించుకోవాలని అన్నారు. హైటెక్ సిటి కట్టినప్పుడు అవహేళన చేశారని, హైదరాబాద్ దాహార్తి కోసం కృష్ణానదీ నుంచి నీటిని తరలించారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటిపడుతోందని కొనియాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చామని, రాబోయే పదేళ్లలో బిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారని మూసీ నది మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ 2047 తో అభివృద్ధి చేసుకుందామని, మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీ రావాలని ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని అధికారులకు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు అని అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తోందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని, మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటి నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని మండిపడ్డారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, హైదరాబాద్ పాతబస్తీ.. ఓల్డ్ సిటి కాదని.. ఒరిజనల్ సిటి అని ప్రశంసించారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామని, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామని చెప్పారు. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామని, నగర అభివృద్ధిని అడ్డుకునే వారు మనకు శత్రువేనని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

# హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

(మొదటి పేజీ తరువాయి)

సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ -టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు- చేసినట్లు- దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు- అధికారులు గుర్తించారు. ఏవి సొల్యూషన్స్, శ్రీనివాస అనలిటిక్, ట్రేడ్బుల్ -టె-క్నాలజీ, ఐఐటి క్యాపిటల్ -టె-క్నాలజీ పేర్లతో డబ్బులు వసూలు చేసినట్లు- సమాచారం. ఈ సంస్థలు తమను ఇఊ÷ూ, ఊ÷ూఇఒ లో నమోదు అయిన కంపెనీలుగా ప్రచారం చేసుకొని ప్రజలను నమ్మించారు. కానీ వాస్తవానికి పెట్టు-బడులు అన్నీ మోసపూరిత పథకాలే. పలు రాష్ట్రాల్లో కూడా ఈ కంపెనీలు ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు- తెలుస్తోంది.


# ఏసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**సూర్యాపేటఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు-ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

## సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది

# అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**





**ఖమ్మం/ఆగస్టు20(జర్నలిస్టు వార్త):** సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదిప్ అన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 75 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 52కేసులు కోలుకోవడం జరిగిందని,23కేసులు యాక్టివ్ గా ఉన్నాయని చెప్పారు. డెంగ్యూ పాజిటివ్ కేసులు వచ్చిన ఇల్లు, పరిసర 60 ఇళ్లల్లో ఫీవర్ సర్వే మరియు యాంటిలార్వా చర్యలు చేపట్టాలని , లక్షణాలు ఉన్న వారికి వెంటనే పరీక్షలు చేసి వైద్యం అందించాలని వైద్యాధికారులు ను ఆదేశించారు. యూరియా సరఫరా లో రైతులకు షరతులు పెడుతున్న దుకాణాల పై కేసులు. ఖమ్మం సిపి. యూరియా అవసరాన్ని ఆసరా చేసుకొని రైతులకు షరతులు పెడుతున్న 5 ఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేశారని ఖమ్మం సిపి సునీల్ దత్ తెలిపారు. నేలకొండపల్లి,చింతకాని, రఘునాదపాలెం,సత్తుపల్లి మండలాల్లోనీ ఎరువుల దుకాణాలలో పోలీసులు ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు అని చెప్పారు. రైతులు సైతం యూరియా కొనుగోలు సమయంలో దుకాణదారులు ఎలాంటి షరతులు పెట్టిన వెంటనే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

## ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి

**- బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**

**- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత**



**గణపురం/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** గణపురం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ కు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణపురం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో అర్హులైన లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకుంటున్నారు. అయితే గృహ నిర్మాణంకు మట్టి తప్పనిసరి అవసరం ఏర్పడుతుంది, కానీ ఆయా గ్రామ పంచాయతీల్లో మట్టి లభ్యత లేకపోవడం, ఉన్న ప్రాంతంలో మట్టి తీసేందుకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖ నుండి అనుమతి లేకపోవడంతో ఇంటి నిర్మాణ లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 17 గ్రామపంచాయితీల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు ఆయా గ్రామ పరిధిలో మట్టి లభ్యత లేదనందున సింగరేణి ఓసీ త్రీ మట్టిని సింగరేణి అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇప్పించాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, దుగ్గిశెట్టి పున్నం చందర్ మహిళా నాయకురాలు బొల్లం అరుణ మండల ప్రధాన కార్యదర్శి చెలమల ప్రవీణ్, కోశాధికారి వడ్డెం రాజశేఖర్, భూక్యా హరిలాల్, రేపాక సంతోష్ దూడపాక సతీష్, రాజేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్‌లోని పి.ఏ.సి.ఎస్

# ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ



**భూపాలపల్లి /ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ దుకాణంలో ఎరువుల నిల్వలు, రైతులకు అందజేస్తున్న విధానం, రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడ మోతాదులో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎరువుల పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రైతుల అవసరాలను బట్టి తక్షణమే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంత రైతులకే ఇవ్వాలని, బయటి రైతులకు ఇవ్వొద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టా దారు పాసు పుస్తకాలు లేని రైతులకు ఏ విధంగా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సాగు విస్తీర్ణాన్ని బట్టి 2 నుండి 3 బస్తాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రయివేటు డీలర్లు యూరియాకు ఇతర ఎరువులు లింకు పెట్టి ఇవ్వొద్దని అలా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. పంటలకు ఒకే సారి యూరియా వేయకుండా విడతల వారిగా ఏ మేరకు వినియోగించాలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల విక్రయాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా కొరత ఏర్పడితే ప్రత్యామ్నయ ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ సుప్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు

# నిత్యావసర వస్తువులు అందజేత



**రాయపర్తి/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన కాయితోజు భద్రమ్మ, మొరిపిరాల గ్రామానికి చెందిన ఓరిగంటీ రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన బియ్యం,నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్,నాగపూరి సోమయ్య, బైరు యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, ఎండీ యకూబ్,చెడుపాక కుమార్,అనిరెడ్డి యాకుబ్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్,చేగూరి మల్లేష్,తాళ్లపెల్లి మల్లేష్, చెడుపాక యాకయ్య, డిష్ వెంకన్న, అశోక్,కుమార్,సోమ్లా,మల్లేష్,నాగరాజు,వెంకన్న,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



ఓరుగల్లు పోరు బిడ్డ
నల్లబెల్లి మట్టి బిడ్డ
కలం పడితే కవి అవుతాడు
బాధ్యత తీసుకుంటే పెద్దన్న అవుతాడు
నవ్వితే చిన్న పిల్లాడు అవుతాడు
గాండ్రిస్తే బెబ్బులి అవుతాడు
ప్రజల పక్షాన నిలిచే నాయకుడు
నిరంతరం ప్రజల కోసం పనిచేసే శ్రమజీవి
మందకృష్ణ మాదిగ అన్న కార్యాచరణను
నూటికి నూరు శాతం అమలుపరిచే
నల్ల సూర్యుడు బిర్రు మహేందర్ మాదిగ

-(కవి రామరాపు శ్రీనివాస్ మాదిగ)

# వైరా రిజర్వాయర్ ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి.

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**వైరా/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**

పర్యటకుల అవసరాలు, బోటింగ్, వసతుల కల్పనలకు చర్యలుమత్స్యకారుల జీవనోపాధికి చేపలు అందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ రిజర్వాయర్ పర్యటక ప్రాంతాలను పరిశీలించి, మత్స్య విత్తన క్షేత్రంను తనిఖీ చేశారు. పర్యాటక ప్రాంతాలలో మౌళిక వసతుల ఏర్పాటుతో, పర్యాటకంలో జిల్లాను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం వైరా కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను, బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. కావాల్సిన మౌళిక వసతుల ఏర్పాటు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మత్స్య విత్తన క్షేత్రం ను కలెక్టర్ అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు. మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బోటింగ్, కాటేజ్ గదులు, బిల్డింగ్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడం కోసం జిల్లాకు సంబంధించి మత్స్యకార సహకార సంఘాలు, వేల మంది సభ్యులందరికీ ఉపయోగపడే విధంగా చెరువులలో చేప పిల్లలు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్య శాఖ ఎడీ శివప్రసాద్, జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు, అధికారులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి



**నర్సంపేట/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని. రాజేందర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బత్తిని. రాజేందర్ మాట్లాడుతూ ఆధునిక భారత రూపశిల్పి. భారత యువ శక్తికి ప్రేరణ. సాంకేతికతను గ్రామీణ భారతానికి చేర్చిన మార్గదర్శి దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన నాయకుడు మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు. మాజి వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి . మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర. యాకుబ్ రెడ్డి . మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు గంధం నరేందర్ మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్ .కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి. మురళి. వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదాసి. రవి . పంబి వంశీ కృష్ణ ఉపాధ్యక్షులు కొంపెల్లి. విజేందర్ రెడ్డి . వేముల. సారంగం గౌడ్ . ప్రచార కార్యదర్శి. కోయ్యేడి. సంపత్ . మహిళ కమిటీ పట్టణ అధ్యక్షురాలు ధోని. కీర్తన సీనియర్ నాయకులు గాజుల. రమేష్ . గందు. గిరిధర్ .ముత్తినేని. వెంకన్న. లక్కర్స్ రమేష్ . రామగోని. సుధాకర్ . గోపు. మహేందర్ రెడ్డి . కొల చరణ్ . కాట.రగు .సీఎం చంద్రమౌళి . సట్ల. సతీష్ . ఓర్సు. సాంబయ్య .తాళ్లపెల్లి. శ్రీనివాస్ గౌడ్ . చెన్నబోయిన.సాయి శ్రవణ్ దాసు .కంచు. రవి మైనార్టీ నాయకులు మసూద్ భాయ్. ఎండి సర్వర్. ఎస్.కె కాసి%శీ%. మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు . హసీనా .ఆడెపు. రమ . తక్కల్లపల్లి ఉమ నునవత్. పద్మా బాయి .కాజాబి .బాణాల.ప్రసన్న చిలువేరు. జోష్ణ . కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎం డి. షఫీ నాయకులు అప్పాల. శ్రీకాంత్ . యూత్ మండల అధ్యక్షులు బొంత రంజిత్ . వేల్పుల కృష్ణ .పూజారి. సారంగం . మెరుగు కిరణ్ .బీరం. భాస్కర్ రెడ్డి . మెడబోయిన కుమార్ . మణికంటి. మనోజ్. ముత్యాల వీరస్వామి, సోషల్ మీడియా ఇన్చార్జ్ వరంగంటి విక్రమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## వెలగపూడి శివరామ ప్రసాద్ పార్దేవ దేహానికి పూలమాల వేసిన డాక్టర్ వాసిరెడ్డి

**మధిర/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలో సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ మార్క్ ఫై డైరెక్టర్ టిడిపిలో అనేక పదవులు చేపట్టిన సీనియర్ నేత వెలగపూడి శివరాం ప్రసాద్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. వెలగపూడి శివరామ ప్రసాద్ మృతి పట్ల ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. ఆయన భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ పతాకం కప్పి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తీవ్ర సానుభూతి వ్యక్తం చేసారు. నివాళి ఘటించిన వారిలో టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మదిర పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, టిడిపి లీగల్ సెల్ చైర్మన్ నంబూరి జనార్ధనరావు, జిల్లా టిడిపి నాయకులు లింగాల రామకోటి, సిరిపురం గ్రామ శాఖ బాధ్యులు రవి, వనమా వెంకట్ మాదల రామారావు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్

**హుజురాబాద్/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక హుజూరాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మైనర్ రిపేర్ వర్క్ లకు చెందిన పనులను పరిశీలించారు. కళాశాల విద్యార్థులకు సమావేశ మందిరము,ఇతరత్రా పనులు గ్రిల్స్, మెట్లు, ఫ్యాన్లు, కరెంటు సంబంధించినవి వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరావు వివరించారు. విద్యార్థులకు మీటింగ్ హాల్ లేనందున ఆడిటోరియం ఆవశ్యకత వివరించారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఐడి కార్డ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి పాఠాలు నేర్చుకొని ఉత్తీర్ణత శాతం పెంచాలని



సూచించారు. కళాశాల ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శ్రీ సమ్మయ్య ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను, చెత్తా చెదారము లను తొలగించి సుమారు 250 మొక్కలు నాటరు.

అడిషనల్ కలెక్టర్, కమిషనర్ లను శాలువాతో కళాశాల ప్రిన్సిపాల్ సన్మానించారు. ఈ



కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి ఆంజనేయరావు, లెక్చరర్లు కే సుగుణ, ప్రసాద్, జీ తులసీదాస్, కె.వి వాసుదేవరావు, కే మురళీమోహన్, జై విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సుహాసిని, లైబ్రేరియన్ రాజేశం, వెంకటరమణ, రాజేందర్, రహీముద్దీన్ పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక

## అధికార యంత్రాంగం, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి --జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి/కాళేశ్వరం/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**
కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్



చేయాలని ఆయన సూచించారు.
ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు చేశారు
– వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.
ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదేని అత్యవసర పరిస్థితిలో పోలీస్ కంట్రోల్ రూము 100 కు కాల్ చేయాలని తెలిపారు. పరిసరాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీస్ పటిష్ట నియంత్రణ చేయాలని సూచించారు. ఎగువ ప్రాజెక్టు ల నుండి వరద వస్తున్నందున ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి వద్ద కాజ్ వే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ

**తల్లాడ/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** స్థానిక తల్లాడ మండల కేంద్రంలో ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రజలకు తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ అమాయకులను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు అనేక విధాలుగా ప్రజలను మోసం చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని వీటిలో భాగంగా ఓటీపీలు పంపిస్తూ పలానా బ్యాంక్ నుంచి చేశామని పలానా సర్వీస్ నుంచి చేస్తున్నామని మీకు వచ్చిన ఓటీపీ మాకు పంపించండి అంటూ ఓటిపి ని తెలుసుకుని వారి యొక్క బ్యాంకు ఖాతాలో ఉన్న నగదును ఖాళీ చేస్తున్నారు కాబట్టి అపరిచిత నెంబర్ల నుంచి ఫోన్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అనవసరంగా ఎవరికి ఓటీపీలు చెప్పకూడదని తెలియజేశారు ఈ ఆన్లైన్ మోసాలకు తోడు ఏఐ టెక్నాలజీ డెవలప్




అయిందని దాని ద్వారా మీ పిల్లల మొకాళ్ళతో గాని మీ పిల్లల వాయిస్ లతో గాని ఫోన్లు చేసి మిమ్మల్ని మభ్యపెట్టి మీ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తారని అలాంటి ఫోన్ కాల్స్ ను గుడ్డిగా నమ్మవద్దని తెలియజేశారు అలాగే ప్రస్తుత కాలంలో యువత బెట్టింగ్లు అంటూ పెడదారిన వెళ్తున్నారని ఫోన్లో ద్వారా బెట్టింగ్ యాప్లను డౌన్లోడ్ చేసుకొని లక్షల్లో డబ్బులతో పాటు కొంతమంది యువకులు ప్రాణాలు




కూడా కోల్పోతున్నారని ఇలాంటి బెట్టింగ్ యాప్లకు దూరంగా ఉండాలని కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటకృష్ణ తోపాటు పోలీసు శాఖ వారు, ప్రజలు, స్థానిక దుకాణదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో యోగాపై సర్టిఫికెట్ కోర్సు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్

**నర్సంపేట/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో యోగాలో 30 రోజుల సర్టిఫికెట్ కోర్సును యోగ అభ్యాసకులు ఎస్ కమలాకర్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యోగా దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ప్రపంచ దేశాలన్నీ కూడా యోగ పై మక్కువ పెంచుకుంటున్నాయని ప్రాచ్య, పాశ్చాత్య అనే తేడా లేకుండా ప్రతి దేశం యోగా యొక్క ఉపయోగాలు తెలుసుకొని తమ జీవన గమనంలో యోగాని కూడా భాగం చేసుకున్నారని కావున విద్యార్థులు కూడా యోగ యొక్క ప్రయోజనాలు తెలుసుకొని ప్రతిరోజు యోగాసనాలు, ధ్యానము కొరకు తప్పనిసరిగా సమయం కేటాయించాలని తెలుపుతూ, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యంతో పాటు



సర్టిఫికెట్ను పొందవచ్చు అని తెలియజేశారు. రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి యోగ అభ్యాసకులు ఎస్. కమలాకర్ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి యోగ ఎంతో మేలు చేస్తుందని ముఖ్యంగా విద్యార్థులకు మానసిక ఏకాగ్రతకు శారీరక దృఢత్వానికి అందివ్వడానికే ఈ కోర్సును ప్రారంభిస్తున్నట్టుగా తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్ డాక్టర్ ఎం సోమయ్య డాక్టర్ రాజీరు డాక్టర్ సంధ్య రజిత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జెకె నగరంలో ఇంద్రమ్మ ఇల్లు పరిశీలన చేసిన జక్కంపూడి

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు



**తల్లాడ/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులకు తొందరగా పూర్తి చేయాలని గ్రామాలలో చేపట్టవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాలు, జ్వరాల , డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస యోజన, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మొదలగు వాటి ఇందిరమ్మ ఇల్లు పనులు వేగవంతం చేయాలని అన్నారు కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామినేని రామ్ అప్పారావు ,

రామకృష్ణ ఎంపీటీసీ రాందాస్, ఐ ఎన్ ఆర్ సైకిల్ షాప్ కరెంటు హెల్పర్ మస్తాన్, రాము ,నాగుల మీ రా, జెకె నగరం ఇందిరమ్మ ఇల్లులు పూర్తి చేయాలని ఆదేశాలు జరిచేశారు.

# రేజర్ల గ్రామం లో పేద ప్రజల కోసం ఇళ్ల స్థలాలు పరశీలన



**సత్తుపల్లి/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**సత్తుపల్లి మండలం– రేజర్ల గ్రామం లో పాత ఎన్టీఆర్ కాలువ ను పూడ్చిన స్థలం ను పరిశీలించి భూమి లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు అందించాలి అని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్
ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ ప్రభాకర్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,దొడ్డా శ్రీను, చల్లగుళ్ల కృష్ణ రావు,దామోదర్ రెడ్డి, ఖలీల్,సత్తుపల్లి మండలం, రేజర్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, రేజర్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**రాయపర్తి/ఆగస్టు 20(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మాజీ ప్రధాని చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్,మాచర్ల ప్రభాకర్, ముద్ర బోయిన వెంకటేశ్వర్లు, చిర్ర మల్లయ్య, ఎండి నయీమ్, ఎనగందుల మురళి, చెవ్వ కాశినాదం, ఎండి ఉస్మాన్, మాందాటి సుదర్శన్ రెడ్డి, కాంచనపల్లి వనజారాణి, పాల్వంచ కోటేశ్వర్, పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.
తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరిమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం

**పెనపహాడ్:ఆగష్టు 20**

ఈరోజు సూర్యాపేట జిల్లా పెనపహాడ్ మండల పరిధిలో తంగేళ్ల గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ కార్యదర్శి దాచాపల్లి నరేష్ అధ్యర్యంలో 16మందికి ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇది గృహ హీనులకు ఇది ఒక వరం గా నిలుస్తుంది. ఏళ్ల తరబడి స్వంత గృహం కోసం చూసిన కుటుంబాలకు నిజంగా ఒక పండుగ రోజు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో తంగేళ్ల గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి యల్లయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపా అధ్యక్షులు పందుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కానుగు వెంకటయ్య, కానుగు శేఖర్, కానుగు ఉంపెందర్, అబ్బగాని వెంకటేశ్వర్లు, పందుల సైదులు, పొడిశెట్టి శ్రీను మరియు గ్రామ ప్రజలు, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**రాయపర్తి/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట ప్రభాకర్ తల్లి కుంట బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం ఆమె చిత్ర పటానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,ఆకుల సురేందర్ రావు,యూత్ అధ్యక్షుడు బోమ్మెర కళ్యాణ్, ముద్రబోయిన వెంకన్న, చెవ్వ కాశీనాథం, ఎస్.కె రఫీక్,రామా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన కాప సుధాకర్



**తల్లాడ/ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ పట్టణం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తన చివరి ఊపిరి ఉన్నంతవరకు దేశం కోసం శ్రమించిన ధీరుడు ప్రజల కోసం పోరాటం చేశారు . ఈ కార్యక్రమం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాయల రాము, కటికి కిరణ్ ,భూక్య అంజి తుమ్మలపల్లి,రమేష్, ఎర్రి కృష్ణారావు ,నాగుల మేరా, జమాల్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమాన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్ డి పట్టాను అందుకున్న అర్పిత కొట్టే






**హనుమకొండ బ్యూరో/20 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమారం గ్రామానికి చెందిన కొట్టే అర్పిత భర్త సంఘాల కరుణాకర్ సతీమణి ఉస్మానియా క్యాంపస్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన 84 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో గవర్నర్ శ్రీ.జిష్ణు దేవ్ వర్మ, వి సి కుమార్ ములుగారం మరియు ఐ ఎస్ ఆర్ ఓ చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ చేతుల మీదుగా పిహెచ్డి పట్టాను అందుకోవడం జరిగింది. పలువురు అర్పిత కు శుభాకాంక్షలు తెలిపారు.

## నీటికుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి...

### కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలిలో తీవ్ర విషాదం

**కర్నూలు,ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఆడుకోవడానికి వెళ్లిన ఆరుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే, చిగిలి గ్రామంలోని పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శశికుమార్, కిన్నెర సాయి, సాయి కిరణ్, భీమా, వీరేంద్ర, మహబూబ్ అనే ఆరుగురు విద్యార్థులు పాఠశాల సమీపంలో ఆడుకునేందుకు వెళ్లారు. అక్కడ ఉన్న ఓ నీటి కుంట వద్దకు చేరుకున్న చిన్నారులు, అదుపుతప్పి ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి ఆరుగురూ అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఈ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది: సీఎం చంద్రబాబు**

ఈ దురదృష్టకర సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆరుగురు చిన్నారులు ఒకేసారి మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన చెందారు. "ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబాలకు తీరని లోటు. వారికి కడుపుకోత మిగిల్చింది. ఈ ఘటన అత్యంత బాధాకరం" అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ముఖ్యమంత్రి, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్

- అందుబాటులో ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు.. మొత్తం సీట్లు 172..
- ఈనెల 28తో ముగియనున్న దరఖాస్తు గడువు..
- పదో తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి..
- మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఏటీసీ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర
- సత్యనారాయణ రావు



**భూపాలపల్లి/ ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జుమ్లా నాయక్, కళాశాల సిబ్బంది, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏటీసీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భూపాలపల్లిలో సుమారు రూ.42.64 కోట్లతో కొత్తగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఏడాది కోర్సులల్లో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, రెండేళ్ల కాలపరిమితితో ఉన్న కోర్సులు బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్సుడ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్




పురుషులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 172 సీట్లు ఉన్నాయని, నియోజకవర్గం విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈనెల 28వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకునేవారికి వెబ్ సైట్ చిరునామా **https:/iti.telangana.gov.in** ను సందర్శించి రూ.100 రుసుము చెల్లించాలని సూచించారు.





# ఆవిష్కరణల కేంద్రంగా ఏపీ

## సీఎం చంద్రబాబు, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ చేతుల మీదుగా టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

- కేవలం 24 గంటల్లో 1,67,321 స్టార్టప్‌ల రిజిస్ట్రేషన్‌తో సరికొత్త చరిత్ర
- అమరావతితో పాటు మరో నాలుగు నగరాల్లో ఇన్నోవేషన్ కేంద్రాల ఏర్పాటు
- ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమన్న సీఎం

అమరావతి,**ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**

ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణల రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' (ఆర్టీఐహెచ్) ప్రారంభోత్సవం రోజే అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 24 గంటల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 1,67,321 ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్‌లు రిజిస్టర్ కావడం ద్వారా ఈ అసాధారణ ఘనత సాధ్యమైంది. ఈ రికార్డును గుర్తిస్తూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారిక ధృవపత్రాన్ని అందజేశారు. ఈ అద్భుతమైన ఆరంభం, రాష్ట్రంలో స్టార్టప్‌ల పట్ల యువతలో ఉన్న ఆసక్తికి, ప్రభుత్వ ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలిచింది.

బుధవారం నాడు మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ హబ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. "రతన్ టాటా గారి నిరాడంబరత, దేశానికి ఆయన చేసిన సేవ అందరికీ ఆదర్శం. ఆయన ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించాలనే సదుద్దేశంతో, 'గివ్ బ్యాక్ టు ది సొసైటీ' అనే ఆయన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ ఇన్నోవేషన్ హబ్‌కు శ్రీకారం చుట్టాం" అని చంద్రబాబు వివరించారు. ఈ హబ్ ద్వారా యువతలోని వినూత్న ఆలోచనలను గుర్తించి, వాటిని విజయవంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ.. ఇంటికో పారిశ్రామికవేత్తే లక్ష్యం**

ఈ ఇన్నోవేషన్ కేంద్రాలను కేవలం అమరావతికే పరిమితం చేయకుండా 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు సీఎం తెలిపారు. అమరావతి ప్రధాన కేంద్రంగా పనిచేస్తుండగా, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురంలో అనుబంధ కేంద్రాలు పనిచేస్తాయని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి, స్థానిక యువతకు అవకాశాలు కల్పించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనేదే నా నినాదం.

ఈ లక్ష్య సాధనలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. సరైన ప్రభుత్వ విధానాలతో సంపద సృష్టించడం ద్వారానే సంక్షేమం సాధ్యమవుతుందని, గతంలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించిన తరహాలోనే ఇప్పుడు స్టార్టప్‌లకు ఊతమిస్తున్నామని అన్నారు.

# విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

### అటవీశాఖ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి... పవన్ కల్యాణ్ ఆగ్రహం

అమరావతి,**ఆగస్టు20(జర్నలిస్ట్ వార్త):**

ప్రభుత్వ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలో బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు."శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ ఉద్యోగులతో ఘర్షణకు దిగి, దాడికి పాల్పడ్డ ఘటన గురించి శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఘటనల్లో శాసనసభ్యుడు, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారించి సవివరంగా నివేదిక ఇవ్వాలని ఆదేశించాను. బాధ్యులపై నిబంధనల



ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టంగా చెప్పాను.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం... చట్టాలను అతిక్రమించి క్రిమినల్ చర్యలకు పాల్పడి ఏ స్థాయిలో ఉన్నవారినైనా ఉపేక్షించకూడదని, ఇందుకు ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా ఒకటే అని, అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది.'మేము తప్పు చేసినా బాధ్యులను చేయమని రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నేను కూడా శాసనసభలో స్పష్టంగా చెప్పాం. నిబద్ధతతో, నియంత్రణతో విధులు నిర్వర్తిస్తున్నాం. కాబట్టి ప్రజా జీవితంలో ఉన్నవారు ముందుగా తమను తాము నియంత్రించుకోవాలి. ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించేవారు ఏ స్థాయిలో ఉన్నా చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు.